సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

గజ్వేల్, జనవరి 28: ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, పంటరుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని అహ్మదీపూర్‌కు చెందిన బోయిన కరుణాకర్‌కు 60వేలు, డబ్బేట నరేశ్‌కు రూ.11వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలు చేయాలన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని కేసీఆర్ గొప్ప ఆశయంతో రైతుబంధు తీసుకొచ్చారన్నారు. నేటికీ పంట రుణమాఫీ 70శాతం మందికి కాలేదని, ఇప్పుడు రైతుభరోసా 30శాతం ఇచ్చి మిగిలిన 70 శాతం మందికి ఎగనామం పెట్టాలని ప్రభుత్వం చూస్తున్నదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, మహిళలకు మోసం చేస్తున్నరన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాల రమేశ్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అహ్మద్, సత్యగౌడ్, అమరేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మాదాసు శ్రీనివాస్

దేవాలయానికి గ్రానైట్ అందజేసిన హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, జనవరి 28: మండలం బొగ్గులోని బండ గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు. గ్రామంలో దేవాలయం నిర్మించామని మీ వంతుగా సహాయం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ కుల సంఘం, పార్టీ నాయకులు హరీశ్‌రావుని కలిసి కోరారు. దేవాలయానికి అవసరమగు రూ.లక్షా 20వేల విలువ గల గ్రానైట్‌ను అందించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు దేవాలయం వద్దకు వెళ్లి ఆలయ కమిటీకి గ్రానైట్ అందించారు. కార్యక్రమంలో బైరి నర్సింహులు, అందె పోచయ్య,అందె బాలయ్య, అందె కనకయ్య, అందె చంద్రం, బైరి రాజు, బర్రెనకాల బాబు, అందె చంద్రయ్య, అందె నర్సింహులు, అందే ముత్యం, అందె స్వామి పాల్గొన్నారు.

దేవాలయానికి గ్రానెట్ అందజేస్తున్న గ్రామస్తులు

మల్లన్నను దర్శించుకున్న ఎర్రోళ్ల శ్రీనివాస్

చేర్యాల, జనవరి 28 : కొమురవెల్లి మల్లికార్జున స్వామిని మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామి వారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న క్షేత్రం బీఆర్ఎస్ సర్కారు పాలనలో అభివృద్ధి చెందిందన్నారు. స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందన్నారు.ఆయన వెంట నాయకులు ఏర్పుల మహేశ్, నాయకులు ఆంజనేయులు, తాండ్ర సాగర్, విరాట్‌బాబు, ఆలయ సూపరింటెండెంట్ శ్రీరాములు ఉన్నారు.

మల్లన్నను దర్శించుకున్న ఎర్రోళ్ల శ్రీనివాస్

గురువన్నపేటను సందర్శించిన పోలీసులు

కొమురవెల్లి, జనవరి 28 : మండలంలోని గురువన్నపేటలో 'క్షుద్రపూజల కలకలం' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి కొమురవెల్లి పోలీసులు స్పందించారు. మంగళవారం ఉదయం గురువన్నపేటను సందర్శించిన పోలీసులు తుక్కోజి రవి ఇంటి ఎదుట స్థలాన్ని పరిశీలించారు. ఇది ఆకతాయిల పనిగా గుర్తించిన పోలీసులు త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రాజమల్లు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంఘటనా స్థలంలో విచారిస్తున్న పోలీసులు

ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తించాలి

సిద్దిపేట టౌన్, జనవరి 28: ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వర్తించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అదేశించారు. సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్, మహిళా పోలీస్ స్టేషన్, ట్రాన్స్‌ఫోర్స్ కార్యాలయం, పోలీస్ సబ్బిడరీ స్టోర్‌ను మంగళవారం ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం సీపీ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇసుక,రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అంతకుముందు స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు,టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవీందర్,సీఐలు వాసుదేవారావు, దుర్గ, రమేశ్, జానకీరామ్ రెడ్డి, శ్రీధర్‌గౌడ్, రామకృష్ణ, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులతో మాట్లాడుతున్న సీపీ అనురాధ

మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలి

చేర్యాల, జనవరి 28: విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకోవాలని టెలిమానస్ కోఆర్డినేటర్ భారతి,విజయ్‌కుమార్ సూచించారు. విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకుని ప్రశాంత వాతావరణంలో పరీక్షలకు సన్నద్ధం కావడం కోసం హార్ట్ ఫుల్‌నెస్ ప్రోగ్రాం శిక్షణ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎ.వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెంచుకోవడానికి ధ్యానం, హార్ట్ ఫుల్‌నెస్ ప్రోగ్రాం అద్భుతమైన సాధనాలుగా పనిచేస్తాయన్నారు. అనంతరం ప్రోగ్రాం అధికారులు భారతి, విజయ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ శ్రీదేవి, అధ్యాపకులు మధు, పరశురాములు, విద్యాసాగర్, శ్రీధర్, రవి, స్వప్న, కవిత, శ్యామ్ సుందర్, చంద్రమోహన్, అనూష, రేవతి, సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలు చేస్తున్న భారతి

మహాధర్నాను జయప్రదం చేయాలి

జాలపల్లిలో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 28: చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 30న చేర్యాలలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని జేఏసీ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు చొప్పరి సాగర్ కోరారు. మంగళవారం ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో మహాధర్నా వాల్‌పోస్టర్లు, కరపత్రాలను జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వరలక్ష్మీసాగర్, సీపీఎం మండల కార్యదర్శి రాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

దొంగను పట్టించిన యువకులకు సన్మానం

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి28: మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ శివాలయంలో చోరీకి పాల్పడిన దొంగను చాకచక్యంగా పట్టుకొని పోలీసులకు అప్పగించిన గ్రామ యువకులు సకినాల బాలకృష్ణ, బస్వరాజు స్వామి, కనుకుంట్ల ప్రశాంత్, తుమ్మలపల్లి సంతోష్‌ను మంగళవారం గ్రామంలో ఎస్సై షేక్ మహబూబ్ ప్రత్యేకంగా అభినందించి, వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేరాలపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అలయాల్లో దొంగతనాలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ నాగిరెడ్డి, కానిస్టేబుల్ అనిల్, ఆలయ అర్చకుడు ఆగాచారి పాల్గొన్నారు.

యువకులను సన్మానిస్తున్న ఎస్సై షేక్ మహబూబ్

నేడు వెంకట్రావుపేటలో జాతర

తొగుట, జనవరి 28: తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామ శివారులో కూడవెల్లి వాగు సమీపంలోని గుట్టల మధ్య వెలిసిన వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద బుధవారం జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

జాతరకు హాజరుకానున్న ఎమ్మెల్యే

వెంకట్రావుపేట గ్రామ శివారులో జరిగే జాతరకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మన సింగరాయ జాతర

కోహెడ, జనవరి 28: మండలంలోని కూరెల్ల, తంగల్లపల్లి, బస్వాపూర్, గుండారెడ్డిపల్లి గ్రామాల శివారులో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సింగరాయ జాతర జరగనున్నది. లక్ష్మీనర్సింహస్వామివాగులో భక్తులు స్నానం చేసి మొక్కులు సమర్పించుకుంటారు. అనంతరం చెట్ల కింద కూరగాయలతో వంటలు చేసుకొని కుటుంబ సభ్యులతో సహపంక్తి భోజనాలు చేస్తారు. అనంతరం గాజుల బండపై వెలిసిన దుకాణాల్లో గాజులు, తినుబండారాలు కొనుగోలు చేసుకొని తిరుగు ప్రయాణమవుతారు.

కూడవెల్లి జాతర

దుబ్బాక, జనవరి 28: కూడవెల్లి రామలింగేశ్వరాలయం జాతరకు సిద్ధమైంది. బుధవారం నుంచి వారం రోజులు పెద్దఎత్తున జాతర కొనసాగనున్నది. కూడవెల్లి వాగులో భక్తులు మాఘ స్నానాలు ఆచరించి రామలింగేశ్వరుడిని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సంకేతశర్మ, దేవాలయ ఈవో విశ్వనాథశర్మ తెలిపారు.

తొగుట: ముస్తాబైన వేంకటేశ్వరస్వామి ఆలయం

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

గజ్వేల్, జనవరి 28: విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నెహ్రూ యువకేంద్రం జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి, సిద్దిపేట ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల దుర్వినియోగం వాటి వ్యసన నియంత్రణపై యువతకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఒకసారి చెడువైపు మళ్లితే జీవితం పూర్తిగా చేజారి పోతుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌వైకే జిల్లా అధికారి కిరణ్‌కుమార్, జిల్లా డ్రగ్స్ అధికారి పవన్, ట్రాఫిక్ సీఐ మురళి, ప్రిన్సిపాల్ నికల్ అంజుమ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న అధికారులు

ప్రభుత్వ భవనాల పరిశీలన

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి28: నూతనంగా ఏర్పడిన ధూళిమిట్ట మండలానికి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని (ఎంపీడీవో) కేటాయిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపీడీవో కార్యాలయానికి అధికారులను కేటాయించాలని జిల్లా పరిషత్ అధికారులను పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ధూళిమిట్టలో ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు కోసం మంగళవారం మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ గ్రామంలోని వివిధ ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఇందుకు అనువుగా ఉంటుందని ఎంపీడీవో ఉన్నతాధికారులకు నివేదించారు. గ్రామ సభ నిర్వహించి గ్రామ పంచాయతీ కార్యాలయం భవనాన్ని ఎంపీడీవో కార్యాలయానికి అప్పగించనున్నారు. ఈ కార్యక్రమాలన్నీ పూర్తయితే త్వరలోనే ధూళిమిట్ట మండల ప్రజలకు ఎంపీడీవో సేవలు అందనున్నాయి.

ధూళిమిట్టలో జీపీ భవనాన్ని పరిశీలిస్తున్న మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్

అదనపు కలెక్టర్‌ను కలిసిన నాయకులు

హుస్నాబాద్, జనవరి 28: సిద్దిపేట అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌ను హుస్నాబాద్‌కు చెందిన పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అదనపు కలెక్టర్‌గా సిద్దిపేటకు బదిలీపై వచ్చిన సందర్భంగా ఆయన్ను కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. హుస్నాబాద్ మున్సిపల్ ప్రత్యేకాధికారిగా కూడా బాధ్యతలు స్వీకరించినందున అదనపు కలెక్టర్‌కు హుస్నాబాద్ పట్టణంలోని పలు సమస్యలను తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ డిక్లరేషన్ డైరెక్టర్ ఎండీ హసన్, జామా మజీద్ జాయింట్ సెక్రటరీ మహ్మద్ సాజిద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అయూబ్, నాయకులు షబ్బీర్, షాదుల్లా పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

హుస్నాబాద్, జనవరి 28: ప్రజాయుద్ధనౌక గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను జేఏసీ, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గద్దర్‌ను అవమానించిన బండి సంజయ్ రాష్ట్రంలోని బహుజనులను మొత్తం అవమానించినట్లేనన్నారు. కళారంగంలో ఆదర్శంగా నిలిచి ప్రజల్లో చైతన్యం నింపిన గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, జేఏసీ కోఆర్డినేటర్లు మేకల వీరన్నయాదవ్, డేగల సారయ్య, వివిధపార్టీలు, ప్రజా సంఘాల నాయకులు వల్లపు రాజు, సరోజన, కోయడ కొమురయ్య, వడ్డెపల్లి మల్లేశం, దండి లక్ష్మి, పున్న సది, శ్రీకాంత్, వెన్న రాజు, కిష్టస్వామి, రమేశ్‌నాయక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న జేఏసీ, ప్రజా సంఘాల నాయకులు

వందశాతం పన్నులు వసూలు చేయాలి

సిద్దిపేట, జనవరి 28: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మున్సిపల్ కమిషనర్, ఇతర సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. ఫిబ్రవరి పూర్తయ్యే వరకు పన్ను వసూలు పూర్తయ్యేలా మెప్మా అధికారులు, ఇతర సిబ్బంది సైతం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల మున్సిపల్ కమిషనర్లు నరసయ్య, రమేశ్, మల్లికార్జున్, నాగేందర్, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

క్యాలెండర్ ఆవిష్కరణ

కొమురవెల్లి, జనవరి 28: గౌడజన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ జాతీయ సమితి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం మండలంలోని రసూలాబాద్ ఎల్లమ్మ ఆలయం ఆవరణలో ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ముత్యం నర్సింహులుగౌడ్, గౌడ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి, మోకుదెబ్బ జాతీయ సమితి జిల్లా అధ్యక్షుడు పచ్చిమడ్ల స్వామిగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేఖ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షుడు దోమ్మాట రమేశ్‌గౌడ్, కొమురవెల్లి మండలాధ్యక్షుడు మెరుగు కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గౌడజనహక్కుల పోరాట సమితి నాయకులు

గోపాల్ మిత్ర సేవలను వినియోగించుకోవాలి

కొమురవెల్లి, జనవరి 28: మండలంలోని కిష్టంపేటలో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సాంకేతిక సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. 80పశువులకు స్థానిక పశువైద్యాధికారి కాముని నితిన్ గర్భకోశ వ్యాధులు నిర్ధారణ చేసి మందులు అందజేశారు. 30 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గోపాల్‌మిత్ర సేవలను పాడి రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ విజయసారథి, డాక్టర్ శ్రీనివాస్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ జైపాల్‌రెడ్డి, జూనియర్ పశువైద్యాధికారి మనోహర్, గోపాలమిత్రలు వెంకట్‌రెడ్డి, సాయిలు, రాములు, కనక మురళి, పాలకేంద్రం అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

రైతులకు పశువుల నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి

అట్రాసిటీ కేసులు పెట్టడం సరికాదు

హుస్నాబాద్, జనవరి 28: హుస్నాబాద్ పట్టణంలో గాంధీ విగ్రహం ఆవిష్కరణ సమయంలో అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని ప్రశ్నించినందుకు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం హుస్నాబాద్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ఆవిష్కరణ శిలాఫలకంలో నిబంధనలకు విరుద్ధంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పేరు పెట్టారని మీడియా ద్వారా ఆరోపణ చేసిన రవీందర్‌గౌడ్‌పై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రశ్నించినంత మాత్రాన అట్రాసిటీ కేసు నమోదు చేయించడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వెల్దండి సంతోష్, ప్రధాన కార్యదర్శి అనంత స్వామి, నాయకులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

ఉపాధ్యాయుల రీ అలకేషన్ చేపట్టాలి

మాట్లాడుతున్న టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్

గజ్వేల్, జనవరి 28: ఉద్యమాలు చేసి సాధించుకున్న 317జీవో ద్వారా ఉపాధ్యాయులను స్థానికత కోల్పోయేలా ఇతర జిల్లాలకు కేటాయించడం అన్యాయమని, ప్రభుత్వం వెంటనే స్థానికత ఆధారంగా వారిని సొంత జిల్లాలకు రీ అలకేషన్ చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని ముట్రాజ్‌పల్లి, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, ఎడ్యుకేషన్ హబ్‌లోని బాలుర, బాలికల పాఠశాలలు, బంగ్లావెంకటాపూర్, మక్తమాసాన్‌పల్లి, రంగంపేట, కోమటిబండ, ధర్మారెడ్డిపల్లి, గిరిపల్లి, జాలిగామ పాఠశాలలను సందర్శించిన సందర్భంగా ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు 010 కింద నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని, సర్వీస్ రూల్స్ రూపొందించాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు కార్యక్రమంలో టీపీటీఎఫ్ సంఘం బాధ్యులు శ్రీనివాస్, మల్లయ్య, నాగరాజు, విద్యాసాగర్, పెంటయ్య, నర్సయ్య, సురేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

గజ్వేల్, జనవరి 28: గజ్వేల్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో యూపీఎస్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్, డివిజన్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు ప్రకాశ్, రాజిరెడ్డి, అబ్దుల్, మల్లేశం, నరేశ్, జ్యోతి, మాధూరి, లవ కుమార్, ఉపేందర్, కార్తీక్, ప్రసాద్, పాషా పాల్గొన్నారు.

గజ్వేల్‌లో యూపీఎస్ ప్రతులను దహనం చేస్తున్న అధ్యాపకులు

31న మల్లన్న హుండీల లెక్కింపు

చేర్యాల, జనవరి 28: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలోని హుండీలను ఈనెల 31న లెక్కించనున్నట్లు ఆలయ ఈవో రామాంజనేయులుతెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మా ట్లాడుతూ స్వామి వారి ఉత్సవాలు ప్రారం భం కావడంతో భక్తుల కానుకలతో హుండీ ల్లో నగదు నిల్వ ఉందని, లెక్కింపు జరిపి బ్యాంకులో జమ చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు బియ్యం హుండీలను తెరిచి తూకం వేయనున్నట్లు తెలిపారు. హుండీ లెక్కింపుల సందర్భంగా పోలీస్, రెవెన్యూ, బ్యాంకు అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కోరారు. ఆయనతో ఏఈవో, సూపరింటెండెంట్లు, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న ఎంవీఐ క్రిస్టోఫర్

గజ్వేల్, జనవరి 28: వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎంవీఐ క్రిస్టోఫర్ అన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాల డ్రైవర్లు, క్లీనర్స్‌కు రోడ్డు మాసోత్సవాల సందర్భంగా ఆయన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి విద్యార్థులకు క్షేమంగా పాఠశాల, ఇంటికి చేర్చాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై బోర్డులు తొలిగింపు

అక్కన్నపేట రోడ్డులో బోర్డును తొలిగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

హుస్నాబాద్‌టౌన్, జనవరి 28: రహదారులకు అడ్డంగా ఉన్న దుకాణాల ప్రచార బోర్డులను మంగళవారం సాయంత్రం మున్సిపల్ అధికారులు తొలిగించారు. స్థానిక అక్కన్నపేట ప్రధాన రహదారిలో ఇరువైపులా దుకాణాల బోర్డులు పెట్టడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై ప్రజల ఫిర్యాదు మేరకు మునిసిపల్ అధికారులు రంగంలోకి దిగి పలు ఆ ప్రచార బోర్డులను తొలిగించారు. రహదారులకు అడ్డంగా బోర్డులు పెడితే దుకాణాల యజమానులపై చర్యలు తీసుకుంటామ ని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, జూనియర్ అసిస్టెంట్ శంకర్, శివకుమార్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

జగదేవపూర్, జనవరి 28: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ అధికారులు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఇటిక్యాలలో బాల్యవివాహం జరుగుతుందని విషయం తెలుసుకున్న అధికారులు గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ అధికారి భవాని మాట్లాడుతూ బాల్యవివాహం చేస్తే శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా బాలికలకు ఇబ్బందులు ఎదురవుతాయని సూచించారు. చైల్డ్ మ్యారేజ్ నిరోధక చట్టం ప్రకారం బాలికలకు 18 ఏండ్లు, బాలురకు 21 ఏండ్